విషయము నెం. 291 :

ఠి.క.నెం. జి.ఆర్.815/92-జి3,

విషయము :- వుడా - ప్రణాళికా విభాగం - మధురవాడ గ్రామంలో సర్వే నెం.49లో
టి.పి.నెం.4/74లో లేఅవుట్ రెగ్యులరైజేషన్ - ఆమోదం గూర్చి.

:: ::-::

ఎజెండా నోటు :

నగరపాలక సంస్థ, విశాఖపట్నం కమీషనరు వారు తగు ఆమోదం నకు లేఅవుట్ ఆమోదం నిమిత్తమై సర్వే నెం.49/డి ప్లాటు నెం.64, టి.పి.నెం.4/74 మధురవాడ గ్రామమునకు సంబంధించిన ప్లానులను నగరాభివృద్ధి సంస్థకు పంపి యున్నారు. ఆ ప్లానులను నగరాభివృద్ధి సంస్థ ఆమోదించి తిరిగ కమీషనరు, నగరపాలక సంస్థ, విశాఖపట్నం వారికి ఈ ఆఫీసు లేఖ ద్వారా అనగ ప్లానింగు ప్లానింగు డి.ఆర్.ఆర్.సి.నెం.711/92/జి3, తే/29-02-1992దీ ద్వారా ఈ దిగువ షరతులను ఉద్దేశించి పంపడమైనది.

1. విక్రయింగు ప్లానులు ఆమోదించు సమయమున మునిసిపల కార్పొరేషన వారు నికర డాక్యుమెంట్లను అనుసరించి ప్లాటు కొలతలను సమీక్షించవలయును,
2. టి.పి.నెం.4/74లో ఏదైనా ఏమైనా డివియేషన మునిసిపాలిటీ వారిచే కనుగొనబడినచో మొత్తం డివియేషన ప్లానులను రెగ్యులరైజేషన నిమిత్తమై వుడాకు పంపవలయును.

కమీషనరు, విశాఖపట్నం నగరపాలక సంస్థ వారు లేఅవుట్ యొక్క పూర్తి భూ మార్పులను రెగ్యులరైజ్ చేయవలసినదిగా ఈ ఆఫీసును కోరి యున్నారు."

విశాఖపట్నం నగరపాలక సంస్థ కమీషనరు వారిచే పంపబడిన నూతన ప్లానులను క్షుణ్ణంగా పరిశీలించి కనుగొనునదేమనగా భూ పరిధి ప్రకారం కార్పొరేషన వారు పంపిన ప్లానులో వివిధ కొలతలతో 137 ప్లాట్లు కలవు. లేఅవుట్ యజమాని తనకు అనుగుణముగా ఆమోదింపబడిన ప్లాటు సైజులను అనగా 50 అడుగులు 80 అడుగులు, 50 అడుగులు 70 అడుగులు, 45 అడుగులు 70 అడుగులు, 40 అడుగులు 60 అడుగులుగా విభజించెను. జోనింగు రెగ్యులేషను ప్రకారం కనుగొనునదేమనగా 36 ప్లాట్లు కనీస విస్తీర్ణం 200 గజములుకు తక్కువగా యున్నవి.

ఆమోదింపబడిన లేఅవుట్లో 40 అడుగుల రోడ్డు భాగం 30 అడుగులకు కుదించెను. కాలువలు గాని, రోడ్లు గాని కట్టబడి యుండ లేదు. సుమారుగా సుమారు 22 ప్లాటు లేఅవుట్లో యిండ్లు నిండి యున్నవి. ప్రజోపయోగ భూమి మునిసిపల్ నగరపాలక సంస్థ వారు స్వాధీన గరి కట్టి యున్నారు.

:: 2 ::

నూటికి 8 శాతం మాత్రం లేఅవుట్‌లో ప్రజోపయోగ భూమిగా కనుగొనబడినది. రూలు ప్రకారం నూటికి 10 శాతం ప్రజోపయోగ భూమికి కేటాయించవలసి యుండగా లేఅవుట్ యజమాని నూటికి 2 శాతం తగ్గించి చూపించినట్లు కనుగొనబడినది.

కమీషనరు వారిచే పంపబడిన నూతన లేఅవుట్ సంఖ్య నెం.49/ మధురవాడ గ్రామములో డి.పి.నెం.4/94లో ఈ దిగువ షరతులతో రెగ్యులర్ చేయుటకు నిర్ణయించబడినది.

1. నూటికి 2 రూపాయలు {అనగా ఎ.ం-18} మూడవ రేటు ప్రకారం ఖాళీ స్థలంనకు వసూలు చేయుటకు గాను, ఎందుకనంటే తగు ఆమోదం లేకన సబ్-డివిజన్ చేసియు కొన్ని యిండ్లు నిర్మించి యుండుట వలననూ,

2. కాంపౌండు ఫీజు వసూలు చేయుట,

3. మునిసిపాలిటీ వారిచే బెటర్‌మెంటు ఛార్జీలు వసూలు చేయుటకుగా రోడ్లు, కాలువలు, నీటి సరఫరా మరియు వీధి దీపాల గూర్చి. ప్రస్తుత అంచనా విలువ రూ.59,994/-లు

4. మునిసిపాలిటీ వారికి చట్టబద్ధమైన రుసుము ఏమైనా చెల్లించవలసినచో

తగు ఆమోదం నిమిత్తం నగరాభివృద్ధి సంస్థ సభ ముందుంచడమైనది.

291. Approved.

[signature]